రుణమాఫీ కోసం పోరుబాట

- ధర్నాలతో నిరసన తెలిపిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు
- పలు చోట్ల సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి



బాల్కొండ ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి మెడలు వంచి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని మండలాలు, గ్రామాల్లో రైతులతో కలిసి ధర్నా కార్యక్రమాలు చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ శ్రేణులు, రైతులు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పలు చోట్ల రేవంత్, ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వేల్పూర్‌లో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ధర్నా చేపట్టారు. రైతు రుణమాఫీ ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఆర్మూర్‌లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, నందిపేట్‌లో జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు నిర్వహించిన ధర్నా కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఎడపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. పలు మండలాల కేంద్రాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.



ముప్కాల్‌లో ధర్నా చేస్తున్న నాయకులు



ఆలూర్‌లో..



ఎడపల్లిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నందిపేట్‌లో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు, నాయకులు



కమ్మర్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు



రెంజల్‌లో ధర్నా చేస్తున్న నాయకులు



బోధన్‌లో..



డొంకేశ్వర్‌లో..



భీమ్‌గల్‌లో..



బాల్కొండలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

క్లుప్తంగా

ముప్కాల్ ఎస్సైగా రజనీకాంత్



బాల్కొండ: ముప్కాల్ మండల ఎస్సైగా రజనీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా కుంటాల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇది వరకు విధులు నిర్వర్తించిన ఎస్సై భాస్కరా చారి బదిలీపై కుంటాలకు వెళ్లారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.

ప్లాస్టిక్ వాడితే జరిమానా

ఆర్మూర్‌టౌన్: ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదని సానిటరి ఎస్సై గజానన్ అన్నారు. పట్టణంలోని పలు దుకాణాలను మున్సిపల్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టి జరిమానా విధించారు. తనిఖీల్లో పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, సిబ్బంది అక్షయ్, రవి, రాము, ప్రశాంత్, సంతోష్, నర్సయ్య ఉన్నారు.

బధిర విద్యార్థులకు వినికిడి పరికరాలు అందజేత



ఆర్మూర్: పట్టణంలోని సీఎస్ఐ బధిర పాఠశాలలో చెవిటి, మూగ విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన ఆశ్రయ ఆకృతి సంస్థ సభ్యులు వినికిడి పరికరాలను గురువారం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ అబ్దుల్ రహీం, డాక్టర్ నరేశ్, జయంత్, పాఠశాల మేనేజర్ సువర్ణకిరిటి, ప్రిన్సిపాల్ శాంతమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో 'స్మైల్స్' విద్యార్థికి మూడో స్థానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న స్మైల్స్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారని పాఠశాల డైరెక్టర్ రఫీగోహార్ తెలిపారు. ఈనెల 18న జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెక్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని మూడవ స్థానం సోహన్, ఐదో స్థానంలో శ్రీహన్ బహుమతులు అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షబానా గోహర్, ఉపాధ్యాయులు సింధూజ, స్వప్న విద్యార్థులను అభినందించారు.

బీజేపీ నాయకుల ధర్నా



నవీపేట: రుణమాఫీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు నిరసనగా మండల కేంద్రంలో బీజేపీ నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీకి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రెడ్డి, నాయకులు శ్రీధర్, వంశీమోహన్, శ్రీనివాస్‌గౌడ్, ద్యాగ సరిన్, ఆనంద్, పిల్లి శ్రీకాంత్, కోరె గంగాధర్, రాజేంద్రకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మోర్తాడ్: పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల అధ్యక్షుడిగా మగ్గిడి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా ప్రగతి కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా రవి, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎ మాణిక్యం, మండల కార్యదర్శిగా రాములు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సూచన మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు.

కోదండరాంను కలిసిన కార్మికులు



బోధన్: ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రతినిధి మల్లేశ్ ఆధ్వర్యంలో బోధన్ మున్సిపల్ ఎన్ ఎమ్మార్ కార్మికులు గురువారం హైదరాబాద్‌లో కలసి వినతిపత్రం అందజేశారు. కార్మికుల సర్వీసును ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మిక సంఘం ప్రతినిధులు, శంకర్ గౌడ్, ఎం నారాయణ, గోవింద్, డి నారాయణ పాల్గొన్నారు.

ఘనంగా జానపద దినోత్సవం

బోధన్‌రూరల్: మండలంలోని పెగడపల్లిలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబురాలు చేపట్టారు. సంస్కృతి, సంప్రదాయాలకు జానపద కళలు నిదర్శనమని సంఘం సభ్యులు అన్నారు. జానపద కళాకారులను ప్రభుత్వాలు ప్రోత్సహించి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కళాకారులు పాల్గొన్నారు.

మారుతి మందిర్ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



బోధన్‌లో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

బోధన్‌రూరల్: పట్టణంలోని మారుతి మందిర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆలయంలో ఎమ్మెల్యే గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆలయ అభివృద్ధికి కృషి చేశానని, ప్రస్తుతం కృషి చేస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా గుండెటి శంకర్‌ను నిర్ణయించామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరలో ఉత్తర్వులు వెలువడుతాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండెటి శంకర్, హరికాంత్ చారి, గంగాశంకర్, నాగేశ్వర్‌రావు, శరత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



ఎడపల్లిలో మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే

ఎడపల్లి: మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా మండలి భవనాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాడి పశువులు, కోళ్లను పెంచడంలో మహిళలకు రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఐకేపీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, జెడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్, నాయకులు పులి శ్రీనివాస్, రామ్మోహన్, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అమ్మపేరుతో మొక్క నాటుదాం



శెట్‌పల్లిలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ఏర్గట్లలో..



రుద్రూర్‌లో..

మోర్తాడ్/ నవీపేట/ రుద్రూర్: వనమహోత్సవంలో భాగంగా నాటుదాం అమ్మ పేరు మీద ఒక మొక్క అనే కార్యక్రమాన్ని గురువారం ఏర్గట్ల, మోర్తాడ్ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. శెట్‌పల్లి, ఏర్గట్లలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. నవీపేట మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వన మహోత్సవంలో భాగంగా 'నాటుదాం మొక్క అమ్మ పేరు మీద' మొక్కలు నాటినట్లు సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మాండ్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, ప్రవీణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని ఏకీకృత సముదాయ ఆవరణలో ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఎంపీడీవో సురేష్ బాబు, ఉపాధి హామీ ఏపీవో మనోహర్, ఐకేపీ ఏపీఎం భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి



రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో దుర్గాప్రసాద్

మోర్తాడ్: పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలను కల్పించాలని డీఈవో దుర్గాప్రసాద్ సూచించారు. మండలంలోని పాలెం ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు మినరల్ వాటర్ అందుతుందా లేదా అని పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని సూచించారు. డీఈవో వెంట ఉపాధ్యాయులు నరసింహ స్వామి, చంద్రశేఖర్, రాజేందర్, జయశ్రీ, త్రివేణి, రాజేశ్వరి, గంగాధర్, సైఫ్ అలీ, నచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుకు కృషి చేయాలి

ఆర్మూర్‌టౌన్: బీజేపీ కార్యకర్తలు సభ్యత్వ నమోదుకు కృషిచేయాలని జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ పుప్పాల శివరాజ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 1 నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమం అక్టోబర్ 31 వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, సుంకరి రంగన్న, గంగోని గంగాధర్, దొండి ప్రకాశ్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

వాహనం బోల్తా: యువకుడి మృతి

- తొమ్మిది మందికి గాయాలు

నవీపేట: నవీపేట మండలం అబ్బాపూర్(ఎం) సమీపంలో బాసర రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదిలాబాద్ జిల్లా భైంసాకు చెందిన సల్మాన్(25) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. బోధన్‌లో జరుగుతున్న శుభకార్యానికి భైంసా నుంచి టవేరా వాహనంలో 10 మంది బయలుదేరారు. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి టవేరా వాహనం బోల్తాపడింది. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై వినయ్‌కుమార్ క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ సర్వే



మారంపల్లిలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్): భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే కొనసాగుతోంది. గురువారం డొంకేశ్వర్ మండలంలోని మారంపల్లి, గంగాసముందర్, పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. మొబైల్ యాప్ ద్వారా పరిశీలన చేసి భూమి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇందులో కార్యదర్శులు మోహన్, నిఖిల్ తదితరులు ఉన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: మండల కేంద్రంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను అధికారులు గురువారం పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న వారి ప్లాట్లకు కొలతలు చేపట్టారు. కార్యక్రమాన్ని డీఎల్‌పీవో శివకృష్ణ పర్యవేక్షించారు. అనంతరం అమ్మపేరునా నాటుదం ఒక చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీవో గంగామోహన్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి జయంతి



బోధన్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు



చందూర్‌లో..

వర్ని(చందూర్)/ బోధన్‌టౌన్: చందూర్‌లో రెడ్డి సంఘం నాయకులు రాజాబహదూర్ వెంకటరాం రెడ్డి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. నాయకులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఎదుట బహదూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బోధన్ పట్టణంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు రాజాబహదూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంఘం ప్రతినిధులు సాంబిరెడ్డి, శరత్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – ఆయ్ (తెలుగు) - 12.30, 7.00, మిస్టర్ బచ్చన్ (తెలుగు) -03.35, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 10.05
- స్క్రీన్-2 – స్త్రీ-2 (హిందీ) - 12.35, 04.00, 7.15, 10.30
- స్క్రీన్-3 – తంగలాన్ (తెలుగు) - 11.40, 6.15, 9.35, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 3.00
- స్క్రీన్-4 – శంకర్ దాదా ఎంబీబీఎస్ - (తెలుగు) 11.00, 6.30, ఇంద్ర (తెలుగు) - 2.40, 10.10

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30, తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
- స్క్రీన్-2 డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీ-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 7.30
- స్క్రీన్-3 స్త్రీ-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 స్త్రీ-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
- స్క్రీన్-2 ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీ-2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
- స్క్రీన్-3 డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీ-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
- స్క్రీన్ -4 వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50

దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహాల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్సడ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,000	వెండి (కిలో)	88,500
22 క్యారెట్స్	68,242		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

శాంతియుత వాతావరణానికి సహకరించాలి

మోర్తాడ్: మండల ప్రజలు శాంతియుత వాతావరణానికి సహకరించాలని ఎస్సై విక్రమ్ భూ పల్లి కోరారు. తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు ఎస్సైను గురువారం మర్యాద పూర్వకంగా కలి సి సన్మానించారు. గ్రామాల్లో ఎవరైనా చట్టవిరుద్ధ పనులు చేపట్టవద్దని సూచించారు. నాయకులు బద్దం రాజశేఖర్, అశోక్, మారడి సురేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను నివారించండి

ఆర్మూర్‌టౌన్: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. పట్టణంలోని అర్బన్ హెల్త్‌సెంటర్‌లో గురువారం పీవోడబ్ల్యూ, పీవైఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వైద్యాధికారి సాయికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అనూస్, నిఖిల్, రవి, రామక్క, సత్తెక్క, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని ధర్నా

వర్ని: మండల కేంద్రం నుంచి తగిలేపల్లికి వెళ్లే రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ తగిలేపల్లి గ్రామస్తులు గురువారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎల్ఆర్ఎస్‌పై అవగాహన

రుద్రూర్: జీపీ కార్యదర్శులకు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంపై గురువారం బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి మధుకర్ అవగాహన కల్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎల్ఆర్ఎస్ స్కీంకు గ్రామాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి.. ఎలా పరిష్కారిస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం ఎల్ఆర్ఎస్, ఒపెన్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ మార్గదర్శకాల గురించి వివరించారు. ఎంపీడీవో సురేష్ బాబు, ఇన్‌చార్జి ఎంపీవో, కార్యదర్శులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పరిశీలన

రుద్రూర్: కోటగిరి, పొతంగల్ మండలాల్లో రుణమాఫీ రాని రైతులు రైతు వేదికల్లో దరఖాస్తులు అందజేస్తున్నారు. మండలంలో తహసీల్దార్ గంగాధర్, వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు గురువారం వివిధ గ్రామాల్లో పర్యటించి దరఖాస్తులను పరిశీలించారు. అర్హులైన రైతులు ఆందోళన చెందవద్దని, సరైన ధ్రువపత్రాలతో వ్యవసాయ విస్తీర్ణాధికారికి దరఖాస్తు అందచేయాలని సూచించారు.

రెండో రోజు కొనసాగిన ఉత్సవాలు

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని వినాయకనగర్‌లో సంకట విమోచన గణపతి దేవాలయంలో గురువారం ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు కొనసాగాయి. స్థాపిత దేవతపూజ హోమం, పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా ఉర్సు

బోధన్: పట్టణ కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ షా జలాల్ బుకారి దర్గా ఉర్సు ఉత్సవాలు గురువారం రెండో రోజు ఘనంగా కొనసాగాయి. రాత్రి కవాలి కార్యక్రమం కొనసాగింది. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, కాంగ్రెస్ నాయకులు దర్గాను దర్శించుకున్నారు. శుక్రవారం ఉత్సవాలు ముగియనున్నాయి.

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేత

బోధన్: పట్టణ కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరు కావాలని ఇస్కాన్ బోధన్ భక్తి సెంటర్ ప్రతినిధులు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి గురువారం ఆహ్వానపత్రికను అందజేశారు. భక్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వసతి గృహాల్లో తనిఖీలు చేపట్టాలి

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలను ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు నాగరాజు, పెద్ది సూరి డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. నాయకులు గణేశ్, మారుతి, వేణు, అభిరాం, జవహర్ పాల్గొన్నారు.

నవీపేటలో ఆయుర్వేద వైద్య శిబిరం

నవీపేట: మండల కేంద్రంలో ప్రభుత్వ ఆయుష్ వి భాగం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతును వృద్ధులను వైద్యులు పరీక్షించి మందు లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ జిల్లా ఇన్‌చార్జి నారాయణరావు, వైద్యులు మమత, వెంకటేశ్, శశిధర్, ఆయూష్ డీపీఎం వందరెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నియామకం

మాక్లూర్: మండలంలోని అడవి మామిడిపల్లికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్‌గా గంగోనే సంతోష్ నియామకం అయ్యారు. పార్టీని నమ్మి పనిచేసే నాయకులకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందనడానికి తానే నిదర్శనమని సంతోష్ అన్నారు. తనను నమ్మి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సైని కలిసిన నాయకులు

మాక్లూర్: మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజశేఖర్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు రామవత్ సురేష్‌నాయక్, పార్టీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మండలంలో పూర్తి స్థాయిలో శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. ఎస్సైని కలిసిన వారిలో ప్రవీణ్‌రెడ్డి, శివలాల్, చిన్నాపూర్ వినోద్, రాజేందర్‌రెడ్డి, ఎం రవియాదవ్, రాజశేఖర్, బి రమేశ్, డి రాజేశ్వర్, సిసింద్రి, ఆర్ రాజ్‌కుమార్, డి రమేశ్ ఉన్నారు.